**విలేకరులు కావలెను**

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

**99492 22450**

ప్రభాత సూర్య

www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

14-1-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 134

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు.. తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ

మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడి

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధిక ఓటర్లు



### సాహిత్య లోకానికి తీరని లోటు


ప్రముఖ కవయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ కన్నుమూత



### ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ సరికొత్త చరిత్ర

ఖరీఫ్‌లో 70.82 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తి

దేశంలో ఏ రాష్ట్రం సాధించని రికార్డు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





## మున్సిపల్ ఎన్నికల్లో నంబర్‌వన్‌గా నిలుస్తాం

పురపాలక పోరులో ఒంటరిగానే బరిలో దిగుతామని స్పష్టం

గెలిచే సామర్థ్యం ఉన్న వారికే టికెట్లు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

నిబద్ధ కార్యకర్తలకే ప్రాధాన్యమని ప్రకటన

హైదరాబాద్: రాబోయే పురపాలక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, నంబర్‌వన్ పార్టీగా నిలిచి తన సత్తాను చాటుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల ఇష్టాగోష్ఠిలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అవసరం లేదని, ఒంటరిగానే బరిలో దిగేందుకు పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. పొత్తుల కోసం ఇప్పటివరకు ఎవరూ తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇస్తామని, పార్టీ కోసం కష్టపడిన నిబద్ధత గల కార్యకర్తలకే అధిక ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా ఎదుగుదలను చూసి ఓర్వలేక కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నేతలు అర్థంలేని విమర్శలు చేస్తున్నారని రామచందర్‌రావు

(మిగతా 2వ పేజీలో)

# ప్రాజెక్టుల భూసేకరణకు వేగం పెంచాలి

ప్రాజెక్టుల కింద బ్రాంచి, పిల్లకాలువల పనులు ఆలస్యం కాకూడదు

భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఇంజినీర్లకు ఆదేశం

నీటిపారుదల శాఖపై సీఎం ప్రత్యేక సమీక్ష

చనాఖా--కోర్టా, సదర్మాట్, చిన్నకాళేశ్వరం ప్రాజెక్టులపై దృష్టి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల డిజైన్లు కేంద్రానికి పంపాలన్న సూచన

హైదరాబాద్: రాష్ట్రంలో చేపడుతున్న ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల కింద బ్రాంచి కాలువలు, పిల్లకాలువల వ్యవస్థను సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన భూసేకరణను వేగంగా పూర్తిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇంజినీర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణలో జాప్యం వల్ల ప్రాజెక్టుల ప్రయోజనాలు రైతులకు ఆలస్యంగా చేరుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 16న ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖా--కోర్టా ఎత్తిపోతల పంపులు, సదర్మాట్ బ్యారేజీ పనుల పురోగతిపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలోని చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనుల పరిస్థితిపై కూడా సమీక్షించారు. పనుల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకెళ్లాలని, అవసరమైన నిర్ణయాలను వేగంగా తీసుకోవాలని అధికారులను సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన

(మిగతా 2వ పేజీలో)





## పాలన వైఫల్యాల్ని కప్పిపుచ్చేందుకే సిట్‌లు: కేటీఆర్

కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, అవినీతిపై సిట్ ఎందుకు లేదని నిలదీత

మీడియాను బెదిరించేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆరోపణ

ఇసుక దందాలు, భూకబ్జాలు, లిక్కర్ కుంభకోణంపై మౌనం ఎందుకని ప్రశ్న

ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ప్రభుత్వ వైఖరి ఉందన్న విమర్శ

హైదరాబాద్: రాష్ట్రంలో పాలన వైఫల్యాలు, ప్రజా సమస్యలపై పెరుగుతున్న అసంతృప్తి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాలు (సిట్‌లు) ఏర్పాటు చేస్తోందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్యాయాలు, అక్రమాలు, అవినీతిపై ఎందుకు సిట్‌ను ఏర్పాటు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఒక టీవీ ఛానల్ ప్రసారం చేసిన కథనాన్ని ఆధారంగా చేసుకుని అనేక ఇతర ఛానళ్లు, డిజిటల్ మీడియాపై సిట్ వేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని

(మిగతా 2వ పేజీలో)

# ఇరాన్‌లో అగ్నికాండ

**ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో 2,003కు చేరిన మృతుల సంఖ్య**

వీధుల్లోకి వెల్లువెత్తిన ప్రజాగ్రహం, దగ్ధమైన బ్యాంకులు- దుకాణాలు

ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిపివేతతో జనజీవనం అస్తవ్యస్తం

నిరసనకారులపై ఉక్కుపాదం, వేల మందిపై అరెస్టులు

ట్రంప్ వ్యాఖ్యలతో అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తత



దుబాయ్/వాషింగ్టన్: ఇరాన్‌లో ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల్లో పేరుకుపోయిన ఆగ్రహం అగ్నిపర్వతంలా పేలుతోంది. వేలాదిగా జనం వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసనలు తెలుపుతున్నారు. ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వాహనాలు, ఏటీఎంలకు నిప్పంటిస్తున్నారు. పరిస్థితి చేయి దాటుతుందన్న భయంతో



## వీధి కుక్కల బెడదపై సుప్రీం హెచ్చరిక

కుక్క కాటుకు తప్పనిసరిగా పరిహారం చెల్లించాలన్న ధర్మాసనం

నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రాలపై భారీ జరిమానాలు

ప్రతి దాడి బాధితుడిపై జీవితాంత ప్రభావమని వ్యాఖ్య

వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారిపైనా అసహనం

## సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు... సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు



సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి, ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకున్న పోస్టులపై దర్యాప్తు

అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన 2 కేసుల విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం

హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు

సీఎం మార్ఫ్ ఫొటో, ఐఏఎస్ అధికారిణిపై ఫేక్ న్యూస్ కేసులపై దర్యాప్తునకు ఆదేశాలు

# వీధికుక్కల బెడదపై సుప్రీం హెచ్చరిక

**కుక్క కాటుకు తప్పనిసరిగా పరిహారం చెల్లించాలన్న ధర్మాసనం**

**నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రాలపై భారీ జరిమానాలు**

**ప్రతి దాడి బాధితుడిపై జీవితాంత ప్రభావమని వ్యాఖ్య**

**వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారిపైనా అసహనం**

**ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం**



న్యూఢిల్లీ: వీధి కుక్కల బెడదను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే కఠిన పరిణామాలు తప్పవని సుప్రీం కోర్టు హెచ్చరించింది. కుక్క కాటుకు గురైన ప్రతి ఘటనకు సంబంధిత రాష్ట్రం తప్పనిసరిగా పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. వీధి కుక్కల దాడి వల్ల బాధితుడిపై పడే ప్రభావం జీవితాంతం ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మంగళవారం వీధి కుక్కల సమస్యపై విచారణ చేపట్టిన ధర్మాసనం, ప్రజల ప్రాణ భద్రతే తమకు ప్రధానమని స్పష్టం చేసింది. కుక్కల దాడుల్లో చిన్నారులు, వృద్ధులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొంది. ఇలాంటి పరిస్థితిని ఇకపై సహించబోమని, కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు ఆదేశించింది. వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వ్యక్తులు, సంస్థల పట్ల కూడా ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "ఒక సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే, ఆ ప్రాణ నష్టానికి ఆ సంస్థ బాధ్యత వహించాల్సిన అవసరం లేదా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. కేవలం భావోద్వేగాల పేరుతో ప్రజల భద్రతను పక్కన పెట్టడం తగదని స్పష్టం చేసింది. "మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం. కుక్కల పట్ల మాత్రమే కాదు, మనుషుల ప్రాణాల పట్ల కూడా మేం సమానంగా ఆందోళన చెందుతున్నాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల దాడులు, కుక్క కాట్ల ఘటనలు కొనసాగితే ప్రతి కాటుకు, ప్రతి మరణానికి గానూ తాము నిర్దేశించే భారీ పరిహారాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ప్రజల ప్రాణ రక్షణకు రాష్ట్రాలు బాధ్యతగా వ్యవహరించాలని, అవసరమైన విధానాలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించింది.

# ఇరాన్‌లో అగ్నికాండ



సౌకర్యం పునరుద్ధరించడంతో, విదేశాల్లో ఉన్న బంధువులకు తాము ఎదుర్కొంటున్న నరకయాతనను వివరించారు. టెహ్రాన్ నగరమంతా పోలీసులు భారీగా మోహరించారని, ఎక్కడ చూసినా భయానక వాతావరణమే నెలకొందని వారు తెలిపారు. నిరసనకారులపై పోలీసులు కాల్పులకు దిగడంతో ఇప్పటివరకు 2,003 మంది మరణించినట్లు అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. మృతుల్లో 1,850 మంది ఉద్యమకారులు, 135 మంది పోలీసులు ఉన్నారని తెలిపింది. ఉద్యమంలో పాల్గొనని తొమ్మిది మంది చిన్నారులు, తొమ్మిది మంది సాధారణ పౌరులు కూడా కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణల్లో వేలాది మంది గాయపడగా, గత రెండు వారాల్లోనే 10,700 మందికిపైగా నిరసనకారులను ప్రభుత్వం అరెస్ట్ చేసింది. పరిస్థితి అదుపు తప్పుతోందన్న ఆందోళనతో ఖమేనీ ప్రభుత్వం లాఠీచార్జ్, బాష్పవాయుగోళాల ప్రయోగం, అవసరమైతే తుపాకులు వాడేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. నిరంకుశ పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ జనం మరింతగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. దుకాణాలు మూతపడటంతో పాటు సాధారణ జీవితం పూర్తిగా స్తంభించింది. ఈ క్రమంలో 26 ఏళ్ల ఉద్యమకారుడు ఇర్ఫాన్ సొల్తానీని ఉరితీయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ప్రజాగ్రహం మరింత పెరిగింది. ఖమేనీని దూషించాడన్న ఆరోపణలతో ఇర్ఫాన్‌పై దేవునిపై యుద్ధం ప్రకటించాడని కేసులు నమోదు చేసి, తక్షణమే శిక్ష అమలు చేయాలని నిర్ణయించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ ఇరాన్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. మరోవైపు ఇరాన్ పరిస్థితులపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరసనకారులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారు. "ఇరానియన్లు దేశభక్తులు. నిరసనలను మరింత ఉధృతం చేయండి. హంతకులు చేసిన దారుణాలకు వారు మూల్యం చెల్లించుకోవాల్సిందే" అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇరాన్ ప్రభుత్వంతో అన్ని స్థాయి సమావేశాలను రద్దు చేసినట్లు ప్రకటించిన ట్రంప్, త్వరలో సాయం అందిస్తామని పేర్కొనడం అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తోంది. ఇదిలా ఉండగా, ఇరాన్‌లో ఉన్న తమ పౌరులు వెంటనే ఆ దేశాన్ని విడిచిపోవాలని అమెరికా హెచ్చరిక జారీ చేసింది.

## తెలంగాణలో 9 జిల్లాల్లో రైస్ మిల్లులపై దాడులు

**నిఘా ఆధారంగా దాడులు చేశామన్న విజిలెన్స్ డీజీ శిఖా గోయల్**

హైదరాబాద్: తెలంగాణలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (వీ&ఈ) అధికారులు కొరడా ఝుళిపించారు. 9 జిల్లాల్లోని 19 రైస్ మిల్లులపై ఏకకాలంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు సంబంధించి 14 మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒక మిల్లును మూసివేశారు. ప్రభుత్వం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు (కస్టమ్ మిల్లింగ్ రైస్ – సీఎంఆర్) రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తుంది. అయితే, జనవరి 12న మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మిల్లులపై దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు తేలింది. మొత్తం 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు. ప్రధానంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, నారాయణపేటలో రూ.15.91 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నష్టాన్ని రాబట్టాలని, వారి లైసెన్సులను రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్‌ను మూసివేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ స్పష్టం చేశారు. "నిఘా వర్గాల సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించి భారీ మోసాన్ని బయటపెట్టాం. మరో ఐదు మిల్లులకు రికార్డుల నిర్వహణలో లోపాలపై నోటీసులు జారీ చేశాం" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. అయితే, ఇలాంటి అక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు గండికొడుతున్నాయి. భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా అక్రమాలను గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14432కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి, ఐఏఎస్ అధికారిణిని**

## లక్ష్యంగా చేసుకున్న పోస్టులపై దర్యాప్తు

**అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన**
**2 కేసుల విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం**

**హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్**
**నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు**

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఓ మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అవమానకరమైన, అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ చేసిన రెండు కేసుల దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసుల లోతైన విచారణ కోసం డీజీపీ శివధర్ రెడ్డి 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు. వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను మార్ఫింగ్ చేసి 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు కావలి వెంకటేశ్‌పై నారాయణపేట జిల్లాలో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గుళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. మరోవైపు, ఓ మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారిణికి సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఎన్టీవీ, టీ న్యూస్ చానళ్లతో పాటు పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఫిర్యాదు చేశారు. ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి, రాజకీయ నేతకు సంబంధం అంటగడుతూ, ఆమెకు 'కంఫర్ట్ పోస్టింగ్‌లు' ఇచ్చారని నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సివిల్ సర్వీసెస్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత జీవితంపై ఆసక్తి లేదని, ఇలాంటి వ్యక్తిత్వ హననం చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రెండు కీలక కేసుల దర్యాప్తును సిట్ వేగవంతం చేయనుంది.

# ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ సరికొత్త చరిత్ర



**ఖరీఫ్‌లో 70.82 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తి**

**దేశంలో ఏ రాష్ట్రం సాధించని రికార్డు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్: సంక్రాంతి పండగ వేళ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చారిత్రక మైలురాయిని దాటిందని పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ (2025–26)లో రాష్ట్రవ్యాప్తంగా 70.82 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వెల్లడించారు. ఇంతకుముందు 2020–21లో నమోదైన 70.2 లక్షల టన్నుల రికార్డును అధిగమిస్తూ తెలంగాణ సరికొత్త రికార్డును సృష్టించిందని మంత్రి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టలేదని స్పష్టం చేశారు. ఈ కొనుగోళ్ల ద్వారా 13.97 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందారని వివరించారు. రైతులకు కనీస మద్దతు ధర కింద మొత్తం రూ.16,606 కోట్లు చెల్లించామని, అదనంగా బోనస్ రూపంలో రూ.1,425 కోట్లు అందించామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నదానికి ఈ గణాంకాలే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం, అలాగే రైతాంగం సంపూర్ణ సహకారం ఈ రికార్డు సాధనకు కీలకంగా నిలిచిందని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల నాయకత్వంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. రికార్డు స్థాయిలో దిగుబడులు వచ్చిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఒక సవాల్‌గా స్వీకరించిందని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 8,448 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయడం ద్వారా తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నంబర్‌వన్‌గా నిలుస్తాం



ఆరోపించారు. రాజకీయ పార్టీ అయిన జనసేన రాష్ట్రంలో పోటీ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును గతంలో కేసీఆర్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్‌కు వాడుకుంటున్నాయని విమర్శించారు. జిల్లాల పునర్విభజన అంశంపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. 'సంచార్ సాథీ' యాప్‌ను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా డబ్బులు డెబిట్ చేయాలంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం తప్పేనని, అయితే ఆ వీడియోలను బహిర్గతం చేయడం సరికాదని రామచందర్‌రావు అభిప్రాయపడ్డారు. అలాంటి చర్యల వల్ల కొందరు అవమానానికి గురై తీవ్ర మనస్తాపానికి లోనవుతున్నారని, ఇలాంటి ఘటనలు ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగత గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

## పాలన వైఫల్యాల్ని కప్పిపుచ్చేందుకే సిట్‌లు: కేటీఆర్

అంతర్గత కుమ్ములాటలు, అవినీతి ఆరోపణలు ప్రజల ముందుకు రాకుండా అడ్డుకునేందుకే ఇలాంటి గారడీలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మీడియాను భయపెట్టడం, ప్రశ్నించే గొంతులను అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక దారుణ ఘటనలు జరుగుతున్నాయి. ఓ పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లను డిమాండ్ చేసిన ఘటనపై ఎందుకు సిట్ లేదు? ఇసుక దందాల పేరుతో కోట్ల రూపాయలు దండుకుంటుంటే, హైదరాబాద్ శివార్లలో వందల కోట్ల భూకబ్జాలు జరుగుతుంటే దర్యాప్తు ఎందుకు జరగడం లేదు? జాతీయ రహదారి గుత్తేదారును మారణాయుధాలతో బెదిరించిన ఘటనపై విచారణ ఎందుకు చేపట్టడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. అలాగే కస్తూర్బా పాఠశాలల్లో బంకర్ బెడ్ల కొనుగోలులో జరిగిన అక్రమాలు, వందల కోట్ల లిక్కర్ కుంభకోణం వంటి అంశాలపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని నిలదీశారు. ఈ అన్ని అంశాలపై చర్యలు తీసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సిట్‌లను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. మీడియా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణమని, దానిపై దాడులు చేయడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు విచారణ సంస్థలను వాడుకుంటే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా కోల్పోతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## సాహిత్య లోకానికి తీరని లోటు

**ప్రముఖ కవయిత్రి రాజకుమారి**
**ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ కన్నుమూత**

నారాయణగూడ : ప్రముఖ కవయిత్రి, చిత్రకారిణి, రచయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ (96) మంగళవారం హైదరాబాద్‌లోని గోషామహల్ ప్రాంతం జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌లో తుదిశ్వాస విడిచారు. ఆమె దివంగత మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ భార్యగా సాహిత్య వర్గాల్లో విశేష గుర్తింపు పొందారు. ఇందిరాదేవి కవిత్వం, చిత్రకళ, రచనలతో బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. అల్లా ఇక్బాల్, గాలిబ్, అరబిందో వంటి మహానుభావుల రచనల నుంచి ప్రేరణ పొంది సాహిత్య రంగంలోకి అడుగుపెట్టారు. యుక్తవయసు నుంచే ఫొటోగ్రఫీపై ప్రత్యేక ఆసక్తి చూపుతూ అరుదైన ఫొటోల సేకరణను ప్రారంభించారు. 1964లో ఆమె తొలి కవితా సంపుటి 'ది అపోసల్' ప్రచురితమై సాహిత్య వర్గాల్లో విశేష ఆదరణ పొందింది. ఆ తర్వాత 1965, 1966 సంవత్సరాల్లో ఆమె రచనలు పుస్తక రూపంలో వెలువడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీకి తొలి అధ్యక్షురాలిగా, ఉర్దూ అకాడమీ ఛైర్‌పర్సన్‌గా ఆమె సేవలందించారు. 1973లో వరల్డ్ పోయెట్రీ సొసైటీ ఇంటర్‌కాంటినెంటల్ అధ్యక్షుడు కృష్ణ శ్రీనివాస్ ఆమెను సాహిత్య రంగంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయడం విశేషం. ఈ గౌరవం అందుకున్న తొలి భారతీయ మహిళగా ఇందిరాదేవి చరిత్రలో నిలిచారు. ఆమె మరణంతో తెలుగు సహా భారతీయ సాహిత్య ప్రపంచం ఓ గొప్ప కవయిత్రిని కోల్పోయిందని సాహిత్యవేత్తలు నివాళు లర్పిస్తున్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు.. తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా, కొత్తగూడెంలో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా రిజర్వేషన్లు ఖరారైన తర్వాత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## ప్రాజెక్టుల భూసేకరణకు వేగం పెంచాలి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరావాస డిజైన్లను త్వరితగతిన పూర్తి చేసి కేంద్ర జల సంఘానికి పంపించి ఆమోదం పొందాలని సీఎం ఆదేశించారు. ఈ అంశంలో ఎలాంటి నిర్లక్ష్యం తట్టుకోబోమని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ ప్రక్రియ ఏ స్థాయిలో ఉందో సమగ్రంగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ఎంత మేరకు సేకరణ పూర్తయ్యింది, ఎక్కడ సమస్యలు ఉన్నాయో స్పష్టమైన వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రాజెక్టుల పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నా భూసేకరణ ఆలస్యం వల్ల నీరు అందించలేని పరిస్థితి రాకూడదని సీఎం హెచ్చరించారు.

# నాడే కాదు,ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారు





## ఆదర్శ యూత్ అధ్యక్షుడు పొట్టబత్తిని యాదగిరి

**చౌటుప్పల్, జనవరి 13(ప్రభాత సూర్య):** నాడే కాదు,ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు పొట్టబత్తిని యాదగిరి అన్నారు.మండల పరిధి ఎల్లంబావి గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యూత్ అధ్యక్షులు పొట్టబత్తిని యాదగిరి, గ్రామసర్పంచ్ గంజి వనజ-కృష్ణ లు పాల్గొని విగ్రహన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పొట్టబత్తిని యాదగిరి మాట్లాడుతు..తమ ప్రభోదాత్మకత ప్రసంగాలతో భారత్ కే కాకుండా ప్రపంచానికి ఆత్మబంధువుగా నిలిచారు స్వామి వివేకానంద. ప్రధానంగా, యువతను మేల్కొల్పి, వారిని కార్యోన్ముఖుల్ని చేయడానికి ఆయన ఎంతగానో ప్రయత్నించారని తెలిపారు. ఆత్మవిశ్వాసం అంటే ఎంతటి కార్యాన్నైనా, సాధించవచ్చని పిరికితనం మనిషిని నిర్వీర్యం చేస్తే, ఆత్మవిశ్వాసం విజయ తీరాల వైపు నడిపిస్తుందని ఆయన సూచించినట్లు తెలిపారు.లక్ష్య సాధనలో అవరోధాలు ఎన్నో ఎదురవుతాయని ఆయన నిస్పృహ చెందకుండా అనుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులతో పాటు,వ్యక్తిగత విజయాన్ని సమాజ అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరు వివేకానంద సూక్తులను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జెల్ల శోభన్, సంస్కృతిక కార్యదర్శి ఇమ్మడి ఈశ్వర్, కోశాధికారి ఏలే మురళి, క్రీడల కార్యదర్శి వనం రాఘవేందర్,కార్యవర్గ సభ్యులు దీకొండ శ్రీనివాస్, దీకొండ కాంతయ్య, తాటి జానకిరాములు, బత్తుల హరీష్, పున్న సురేష్, ఎల్లంబావి, కొయ్యలగూడెం గ్రామపంచాయతి పాలకవర్గం,మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాల సమస్య లేకుండా మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి కృషి

### వీధి దీపాల సమస్యకై పరిష్కారం

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో

### గ్రామంలో 90 వీధిలైట్లు



**మునుగోడు,జనవరి 13 (ప్రభాత సూర్య) :** గ్రామంలో వీధి దీపాల సమస్యలు లేకుండా చూస్తాం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు.. మంగళవారం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో పలు వార్డులలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆధ్వర్యములో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 90 వీధి దీపాలు,ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని గ్రామాన్ని వెలుగులతో నింపేందుకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా,గ్రామంలో అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని. గ్రామంలో ప్రతి కాలనీలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తామని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 90 వీధిలైట్లు కాలనీలలో వేయించడం జరిగింది అన్నారు.గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ, వార్డు సభ్యులు నారగోని అనూష జగన్, సద్దల కళ్యాణి శ్రీశైలం ,శ్రీరామోజు వెంకటేశ్వర్లు,ఉప్పునూతల శ్రీశైలం,వివిధ వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అల్లందేవిచెర్వు గ్రామంలో శానిటేషన్, లైటింగ్ పనులను చేయిస్తున్న

# గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని అల్లందేవిచెర్వు,నాగవారిగూడెం,గొల్లగూడెం,గ్రామాలలోని వీధుల్లో గత రెండు సంవత్సరాలుగా గ్రామ పరిపాలన వ్యవస్థ లేక వీధులన్నీ చెత్త చేదారంతో నిండి ఉండడంతో ఆయా వీధులను శుభ్రంపరిచే కార్యక్రమంతో పాటుగా అల్లందేవిచెర్వు గ్రామంలోని కొత్తపేటకు వెళ్లే దారి,నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వెంట విపరీతంగా కంప చెట్లు పెరిగి ఆ యొక్క చెట్ల కొమ్మలు రోడ్ల మీదికి విస్తరించడంతో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ జెసిబి, డోజర్ల సహాయంతో గత మూడు రోజులుగా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాలలో గల వీధులను శుభ్రంపరచడంతో పాటుగా ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వెంట ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్డును విస్తరింప చేయడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఓపెన్ ప్లాట్ లలో పిచ్చి మొక్కలు పెరగడం వలన ఆయా ప్లాట్ లలో పాములు ఎలుకలు విపరీతంగా రావడం తోటి ఆ చుట్టుపక్కల ఉన్న నివాసాలలోకి పాములు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మీ యొక్క ఓపెన్ ప్లాట్లలో పిచ్చి మొక్కలు మొలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే బాధ్యత ఆ యొక్క ప్లాట్ల యజమానులదే కాబట్టి ఎప్పటికప్పుడు ఎవరి ప్లాట్లను వాళ్ళు పరిశుభ్రంగా ఉంచుకొని ఇతరులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా ప్లాటు ఓనర్లదేనని దానితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా గ్రామ ప్రజలదేనని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది దీనితో పాటుగా గ్రామంలో ఉన్న వీధిలైట్లు మరియు హైమాస్తు లైట్లు కూడా బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి ఉపసర్పంచ్ ముక్కెర్ల కవిత స్వామి యాదవ్ వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్ ,సుర్వి వినోద్ కుమార్ గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్, సుర్వి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,కారోబార్ అంతటి నాగరాజుగౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పుల నాగేష్, ముక్కెర్ల బిక్షపతి,ఏర్పుల గాలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రైతులందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు: డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామిశెట్టి శివశంకర్



**అనంతపురం, జనవరి 13(ప్రభాత సూర్య):** రైతులకు ప్రజలకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామి శెట్టి శివశంకర్ మంగళవారం భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రత్యేక సంక్రాంతి పండుగ మన సమాజంలో ఆనంద స్ఫూర్తిని పెంపొందించాలని, భోగి మంటల కాంతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో భోగ భాగ్యాలు నింపాలని, సంస్కృతి సాంప్రదా యాలను మరువక అందరూ కలిసిమెలిసి సంతోషంగా ఈ పండగ జరుపుకోవాలని, ఈ ఏడాదైనా బత్తాయి రైతులకు కలిసి రావాలని భగవంతుని మనసారా కోరుకుం టున్నాను అన్ని అన్నారు. ఈ మకర సంక్రాంతి ఆంధ్ర తెలంగాణ రైతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో మరింత ప్రగతితో కూడిన మార్పును తీసుకురావాలని, పండుగ తెచ్చే సంబరాలతో తెలుగు లోగిళ్ళలో,ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామి శెట్టి శివశంకర్ ఆకాంక్షించారు.



# పాలకవర్గం తీర్మానం చేసిన తీర్మానాలను అమలు చేయాలి

### ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేసిన- ఉప సర్పంచ్, వార్డు సభ్యులు..

### అక్రమ కట్టడాల తొలగించలి

**సశీస్థాన్ నారాయణపురం, జనవరి 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మా గ్రామంలో అక్రమ కట్టడాలను తొలగించాలనే ఉద్దేశంతో ఈ నెల 07వ తేదీన గ్రామసభ ఏర్పాటు చేయబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎన్నికైన నాటి నుండి అక్రమ కట్టడాల తొలగింపుపై మొదటి పాలకవర్గ సమావేశంలోనే తీర్మానం చేయబడిన విషయం గ్రామ ప్రజలందరికీ తెలిసిందే. అయితే అనివార్య కారణాల వల్ల మా గ్రామానికి చెందిన వావిళ్ల యాదయ్య కటింగ్ షాప్‌కు సంబంధించిన పిల్లర్లను తొలగించి, గతంలో ఉన్నట్లుగా డబ్బా వేసుకునేలా నిర్ణయం తీసుకోబడింది. ఈ విషయమై ఉప సర్పంచ్ తో పాటు 8 మంది వార్డు సభ్యులు (10వ వార్డు సభ్యులు వంగూరి శ్రీను తప్ప) ఏకాభిప్రాయంతో మంగళవారం నారాయణపురం మండల కేంద్రం లో ఎంపీడీఓ కార్యాలయం లో గ్రామ పంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మానం కాపీ ఇవ్వలని పాలకవర్గం తీర్మానం చేసిన తీర్మానం ను అమలు చేయాలని గ్రామంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి గ్రామ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరుతూ ఎంపీడీఓ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.మీ సానుకూల స్పందనతో మా గ్రామ అభివృద్ధికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాలుగోన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లని పరిశీలించిన పెద్దగోని మౌనిక గౌడ్



**చౌటుప్పల్.జనవరి 13.ప్రభాత సూర్య :** స్థానిక చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లను మంగళవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల కండ్లలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల సాయిలు,మాదాని రాధ,పెద్దగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, వార్డు అధ్యక్షులు ఎస్ కె యూసుఫ్, ఐఎన్టీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, మణి చరణ్, రహమాత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో కొత్తచెరువులో చేప పిల్లల విడుదల



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తచెరువులో ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఈరోజు ఆ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, అలందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ , సర్వేల్ సర్పంచ్ చిలకరాజు చందన రాజు చేతుల మీదుగా చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్యవంతమైన చేపలను అందించడంతోపాటు గ్రామీణ యువతకు ఉపాధిగా కూడా ఈ చేపల పెంపకం ఉపయోగకరంగా ఉంటుందని దీనికి సహకరించిన ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కి గ్రామపంచాయతీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి,ఉపసర్పంచ్ ముక్కెర్ల కవిత స్వామి యాదవ్ వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,సుర్వి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,కారోబార్ అంతటి నాగరాజుగౌడ్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# వివాహ వేడుకలో పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత

**చౌటుప్పల్, జనవరి 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల లింగవారిగూడెం శుభం గార్డెన్ లో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ మేన మామ కుమారుడు భువనగిరి ఫేరోజ్ భాయ్ వివాహ (వలీమా) వేడుకలో నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు,చౌటుప్పల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటే బాబా,ఉమ్మడి నల్లగొండ జిల్లా సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం యాదగిరి,సిపిఐ జిల్లా నాయకులు బైకానీ శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ నాయకులు శనిగల సైదులు,మంచాల దశరథ,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పోరం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడుగా ముచ్చర్ల సర్పంచి బ్యాగరి యాదగిరి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనశక్తి13:** కాంగ్రెస్ పార్టీ హత్నూర మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడుగా మంగళ వారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో ముచ్చర్ల గ్రామ సర్పంచి బ్యాగరి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన యాదగిరి మట్లాడుతూ తనను హత్నూర మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన నియోజం వర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ,మండలంలోని కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచులందరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పోరం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా అన్నారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు అలాగేఅభివృద్ధి తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహాల కోసం ఎంపిక చేసిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ ఎంపిక ఎంతో ప్రజా పాలన పారదర్శకంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కె.వెంకటేష్ కాసాల,మన్నే పద్మ ఎల్లమ్మగూడెం, వారాల వీరేశం నాగారం,దారావత్ మధు దేవునిగుట్ట తండా,గుండ్ల స్వరూప తుర్కాల ఖానాపూర్,అంతరం పోఛాగౌడ్, రొయ్యపల్లి,బ్యాగరి శ్రీహరి గుండ్ల మాచునూర్,మమత చింతల్ చెరువు,శిరీష నాగుల్ దేవులపల్లి,స్వప్న వడ్డేపల్లి రాజు గోవింద్రాజ్ పల్లి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి మారుతున్న పల్లె ముఖచిత్రం..

# మరుగున పడుతున్న సంస్కృతి

**హైదరాబాద్, జనవరి 13(ప్రభాత సూర్య):** తెలుగువారి జీవన వైభవానికి, శ్రమజీవుల నిష్కల్మషమైన స్వేదానికి, ప్రకృతి పట్ల మనకు గల అపరిమిత కృతజ్ఞతకు ప్రతిరూపం సంక్రాంతి. ఇది కేవలం కాలచక్రంలో మారే తేదీ కాదు; ధనుర్మాసపు మంచు పొరల సాక్షిగా మొదలై, భోగి మంటల సెగలతో సాగి, కనుమ నాటి కృతజ్ఞతా భావంతో పరిపూర్ణమయ్యే ఒక అపురూప జీవనోత్సవం. ముంగిట రంగుల హరివిల్లులు, గడపకు పసుపు కుంకుమల శోభలు, హరిదాసుల కీర్తనల మధురిమలు, గంగిరెద్దుల సవ్వళ్ళు.. ఇవన్నీ వెరసి మన సంస్కృతికి ఒక నిండుదనం. రైతు ముఖంలో విరిసే నవ్వు, ఆత్మీయ అనురాగాల అల్లిక ఈ పండుగ అసలైన ఆత్మ..

**ఆధునికత వెల్లువలో.. ఆత్మను కోల్పోతున్న పండుగ**

నేడు ఆధునికత వెల్లువలో సంక్రాంతి తన మూలాలను కోల్పోతోందా అనే సందేహం కలగక మానదు. సంప్రదాయం స్థానంలో ఆడంబరం, ప్రకృతితో మమేకం అవ్వాల్సిన చోట కృత్రిమత్వం, సమూహాల ఉమ్మడి ఆనందం స్థానంలో వ్యక్తిగత వినోదం రాజ్యమేలుతున్నాయి. మన మూలాలను విస్మరిస్తూ సాగుతున్న యాంత్రిక జీవనశైలే ఇందుకు నిదర్శనం..

**మట్టి వాసనను కోల్పోతున్నాం.. విజ్ఞానాన్ని విస్మరిస్తున్నాం!**

ధనుర్మాసమంటేనే ప్రకృతికి, మనిషికి మధ్య ఉండే అనుబంధం. వాకిట్లో చల్లే పేడ నీరు క్రిమిసంహారిణిగా పనిచేస్తే, బియ్యపు పిండి ముగ్గులు మూగజీవులకు ఆహారాన్ని అందించేవి. కానీ అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగాక, పచ్చని నేల కాంక్రీట్ మయమైపోయింది. ఆరోగ్యానిచ్చే పచ్చి మట్టి వాసన స్థానంలో రసాయనాల వాసన వచ్చి చేరింది. అలకడం మర్చిపోయి 'స్టిక్కర్లు' అంటిస్తున్నాం.. ముగ్గు వేయడం మర్చిపోయి 'పెయింట్లు' వేస్తున్నాం. ఇది కేవలం నాగరికత కాదు, మన సంప్రదాయంలో ఉన్న సైన్స్‌ను దూరం చేసుకోవడమే..

**మూగబోతున్న జానపద కళలు**

సంక్రాంతి అంటే కేవలం పిండివంటలు మాత్రమే కాదు.. పల్లె గడప గడపకూ వినిపించే హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నల ఆశీర్వచనాలు. ఒకప్పుడు 'కళాకారులు'గా గౌరవించబడిన వారు, నేడు 'యాచకులు'గా ముద్ర వేయబడటం బాధాకరం. ఒక్కటి గుర్తుంచుకుందాం.. ఒక కళాకారుడు కనుమరుగైతే, ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక జాతి నాగరికత, తరాల నాటి సంస్కృతి మూగబోతుంది..





**కృతజ్ఞతను చాటే 'కనుమ' ఏది?**

వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచే మూగజీవాల పట్ల కృతజ్ఞత చాటుకునే రోజు 'కనుమ'. యంత్రాల రాకతో పశువుల సంఖ్య తగ్గడం ఒక ఎత్తు అయితే, ఉన్న పశువుల పట్ల మమకారం సన్నగిల్లడం మరో ఎత్తు. యంత్రాల మీద చూపే శ్రద్ధ, మనకు ప్రాణం పోసే జీవాలపై చూపలేకపోతున్నాం. మన మూలాలను మర్చిపోవడం అంటే, మన అస్తిత్వాన్ని కోల్పోవడమే.

**వినోదం పేరిట వ్యసనాలు**

ఒకప్పుడు పండుగ అంటే ఊరంతా ఒక్కటై ఆడుకునే ఆటలు. కానీ నేడు పౌరుషానికి ప్రతీకగా భావించే కోడి పందేలు, కోట్లాది రూపాయల జూదంగా రూపాంతరం చెందాయి. పండుగ సంబరాన్ని మూడు రోజుల మత్తుగా మార్చేస్తున్నారు. నేటి తరానికి పండుగ అంటే కొత్త బట్టలు ధరించడం, సినిమా చూడటం, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అనే పరిధిలోనే ఉండిపోయింది. మనుషుల మధ్య ఉండాల్సిన ఆత్మీయ అనుబంధాల కంటే, ఆడంబరాల ప్రదర్శనకే ప్రాధాన్యత పెరిగింది.

**సంప్రదాయమే మన వారసత్వం**

సంక్రాంతి వెనుక ఉన్న ఖగోళ రహస్యాలను, ప్రకృతిలో వచ్చే మార్పులను, ఆ సమయంలో మనం తీసుకునే ఆహారం వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలను మన పిల్లలకు వివరించాలి.

**కళాకారులే మన అలంకారం:** వారిని ఆదరించడం మన ధర్మం. కళాకారుడు ఆకలితో ఉన్నప్పుడు ఆ సంస్కృతి మనుగడ సాగించలేదు.

**విలువలకే పెద్దపీట**



వ్యసనాలకు, దుబారా ఖర్చులకు దూరంగా ఉండి, విలువలకే పెద్దపీట వేయాలి.మన సంస్కృతిని కాపాడుకోవడం మన హక్కు మాత్రమే కాదు, భవిష్యత్ తరాల పట్ల మనకున్న సామాజిక బాధ్యత. ఈ ఏడాది సంక్రాంతిని ఆడంబరాల వేడుకగా కాకుండా, ఆత్మీయతలు పంచే 'ప్రకృతి పండుగ గా జరుపుకుందాం..

**జి. అజయ్ కుమార్**





## శిల్పారామంలో సందర్శకులను ఆకట్టుకుంటున్న సంక్రాంతి సంబరాలు...

**మాదాపూర్ ప్రభాత సూర్య:** శిల్పారామం మాదాపూర్ లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, బుడబుక్కల, జంగమదేవరుల , ఎరుకలసాని, పిట్టలదొర మొదలైన వారి జానపద కళారూపాలు అన్ని శిల్పారామం లో కొలువుతీరి ఉన్నారు. సందర్శకులు కళారూపాలు ఆదరిస్తున్నారు. సెల్ఫీ లు , ఫోటోలు , వీడియోలు తీసుకుంటున్నారు. మంగళవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ గ్రహీత శ్రీ కళాకృష్ణ శిశయ్ బృందం ఆంధ్ర నాట్యం ప్రదర్శన లో కుంభ హారతి, విష్ణు కైవారం, దేవి స్వరజతి, సప్తమాతృకలు, ఆధ్యాత్మరామాయణ కీర్తనలు నృత్య ప్రదర్శన కళాకారులూ సునీల్, పద్మ మోహన్, స్రవంతి, హారిక, తన్మయి, నర్తన మొదలైన వారు ప్రదర్శించారు. నార్త్ వేల్స్ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి కుమారి అంజలి గౌరీ రుక్మిణి ప్రవేశ దరువు మరియు మరకత మణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# ఆర్ బిఐ సౌజన్యం తో ఆర్థిక అక్షరాస్యత భద్రత పథకాలపై అవగాహన...



**రామడుగు, జనవరి 13(ప్రభాత సూర్య):** రామడుగు మండల పరిధిలోని వేదిరా గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ఎస్బి వై పి ఎం జె జె బి వై, ఎస్ ఎస్ వై, ఏపీ వై, పి పి ఎఫ్, ఎన్ పి ఎస్ పథకాలు, పొదుపులు లోన్ లు , సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.18 నుంచి 70 సంవత్సరాల వయసులోపు బ్యాంక్ ఖాతాదారులు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అనంతరం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, స్థానిక ఎస్ ఐ కె రాజ్ కుమార్, ఉప సర్పంచ్ రాజి రెడ్డి, కార్యదర్శి మల్లి కార్జున , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపెల్లి అసిస్టెంట్ మేనేజర్ సంజీవ్, జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఒ రేణుక, ఈ ప్రవీణ్ కుమార్, సి ఎ లు, ఆసుపత్రి సిబ్బంది, నేరెళ్ల ఆంజనేయులు ,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేర్చిన ఇ.ఎల్వి భాస్కర్

## జై కేసారం జడ్పీహెచ్ఎస్ లో పాఠశాల వంటగది నిర్మాణ పనులు ప్రారంభం...



**చౌటుప్పల్.జనవరి 13.ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రామ ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సోమవారం వంటగది నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల్లోనే ఉదయమే పాఠశాల వంటగది నిర్మాణ పనులను తన సొంత నిధులతో ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ,ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ..ఒక్క రోజులోనే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల వంటగది నిర్మాణానికి సహకరించిన ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్, ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసు,అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి,వార్డు సభ్యులు నక్క జయసుధ, పాలమాకుల పుష్ప,ఆడెపు గణేష్, భీమిడి రజిత సందీప్, బోనంపాటి స్వాతి బాలరాజు, నాయకులు బోదాసు నరేష్, కోర్పూర్ లింగయ్య,బోదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై

# ఈనెల 16, 17 జిల్లా వ్యాప్తంగా జీపు జాత

### ఈనెల 19న భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజారు దగ్గర " నిరసన " సభ

### సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం



**భువనగిరి, జనవరి 13(ప్రభాత సూర్య):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్లమెంటులో ఈ మధ్యకాలంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ , విబి జి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16,17 తేదీలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు జాత, 19వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద నిర్వహిస్తున్న " నిరసన " సభలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం పిలుపునిచ్చినారు. మంగళవారం రోజున సుందరయ్య భవన్, భువనగిరిలో జీపు జాత మరియు నిరసన సభ " కరపత్రం " ను ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా వారి యొక్క హక్కులను, చట్టాలను కాలరాస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజలపై భారాల మోపుతున్నారని విమర్శించారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, జీవోలను మార్చి వారి పొట్టలు కొడుతున్నారని తెలిపారు. ప్రధానంగా ఈ మధ్యకాలంలో పార్లమెంటులో తనకు బలము ఉందనే భావనతో ఇష్టమొచ్చిన రీతిగా అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం తీసుకొచ్చారని ఇవి అమలులోకి వస్తే జిల్లాలో పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటి వరకు పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా పోతాయని అన్నారు. యాజమాన్యాలు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయించుకుంటా యని, కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని, ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేస్తారని అందుకే కార్మికులు యూనియన్ల కతీతంగా, ప్రాంతాలకతీతంగా ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ ప్రభావం స్కీం వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికుల పైన పడనున్నదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుందని అన్నారు. విద్యుత్తు ప్రైవేటీకరణ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చేయనున్నదని, అది గనుక అమలు జరిగితే జిల్లాలో రైతాంగం చేసిన కష్టమంతా కరెంటు బిల్లులకే సరిపోతుందని, రైతాంగం అప్పులపాలై గతంలో మాదిరిగా ఆత్మహత్యల పరంపర కొనసాగనున్నదని అన్నారు. వ్యవసాయంను పడవాపెట్టి పట్టణాలకు వలసలు వెళ్లి కూలి పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని స్కీముగా మార్చి నూటికి 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం భరిస్తామని, మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించాలని పార్లమెంటులో ఆమోదం తీసుకున్నదని అన్నారు. దీన్ని అమలు జరిపితే జిల్లాలో ఉపాధి హామీ పనులు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులున్నాయని అన్నారు. విత్తన సవరణ బిల్లు ద్వారా విత్తనాల ధరలు మరింత పెరుగునున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాల మీద కేంద్రం పెత్తనం చేయనున్నదని అన్నారు. విత్తనోత్పత్తిలో బహుళ జాతి కంపెనీల ప్రమేయం పెరగనున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కాలంలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీనిచ్చిందని అన్నారు. ఒక్కసారి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు ప్రతి ఏటా బడ్జెట్లో నిధుల కోతను విధిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా వివక్ష ప్రదర్శిస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచడం లేదన్నారు. కార్మికులను బానిసలుగా చూస్తూ రోజు వేతనం 265 రూపాయలు నిర్ణయించారని అన్నారు. ఈ వేతనంతో ఒక్క వ్యక్తి కూడా బ్రతకలేడు, కుటుంబం ఎట్లా బతుకుతుంది అని ప్రశ్నించారు. రైతాంగానికి కనీస మద్దతు ధర పెంచే కాడ గాని, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచే కాడ బిజెపి ప్రభుత్వానికి చేతులు రావట్లేదని అన్నారు. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి, బీబీనగర్ 17న భువనగిరి, బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, ఆలేర్, మోటకొండూర్, ఆత్మకూర్, మోత్కూర్ మండలాలలో జీపు జాత నిర్వహించి వందలాది మంది కార్మికులతో, కర్షకులతో, వ్యవసాయ కూలీలతో 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిరసన సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య పాల్గొం టున్నా రని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మధ్యబోయిన సుందర్ పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ప్రజలకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు ? బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేసిన మాధవరావు. ఈ సందర్భంగా వల్లెపు మాధవరావు మాట్లాడుతూ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని తెలియజేసారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖ సంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేశారు.

## పేద ప్రజల ఇండ్లను నిషేదిత జాబితా నుండి తొలగించాలి

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**మోత్కూర్, జనవరి 13(ప్రభాత సూర్య):** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుమారుగా 645 ఇండ్లను ప్రభుత్వం ప్రోహిబిటెడ్ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో బాధితులు తీవ్రంగా ఇబ్బదులు పడుతున్నారు తరాలుగా నివాసంలో ఉంటున్న ఇండ్లను 22ఎ పెట్టాడంతో ఇందిరానగర్, రాజన్నగూడెం, సాయినగర్ కాలనీ, వడ్డెర వాడ, పద్మశాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, గాంధీనగర్, సుందరయ్య కాలనీ, కాషావాడ, కొండగడప, భుజలాపురం, అన్నెపు వాడ తో పాటు మున్సిపాలిటీలోని తదితరుల ప్రాంతాల్లో మోత్కూర్ పాఠణంలోని మెయిన్ రోడ్లకు ఉన్న పలు ఇడ్లపై ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో ప్రజల హక్కులను కాలరాస్తూ ఇండ్లను రిజిస్ట్రేషన్స్ కి నోచుకోలేని పరిస్థితి చేసి బ్యాంక్ రుణాలూ కూడా తీసుకోకుండా తరరాలుగా నివాసం ఉంటూ ఇప్పటికే అనేక చేతులు మారి రిజిస్ట్రేషన్స్ చేసుకున్న ఇండ్లను సైతం బ్లాక్ లిస్ట్ పెట్టడంతో తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరు చేస్తూ మోత్కూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రోహిబిటెడ్ బ్లాక్ లిస్ట్ 22ఎ జాబితాలో పెట్టిన ప్రతి ఒక్క ఇంటిని వెంటనే ఆ జాబితా నుండి తొలగించాలని లేదంటే బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిలిచి నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తుంది అని తహసీల్దార్ జ్యోతి కి వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ మోత్కూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను,మండల పార్టీ అధ్యక్షులు పొన్నేబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతంయాకుబ్ రెడ్డి చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ పురుగుల మల్లయ్య గుంటి దేవా డబ్బేటి రమేష్, మాజీ సర్పంచ్ భయ్యని పిచ్చయ్య, సీనియర్ నాయకులు మంచే గోవర్ధన్, చేతరాశి వెంకన్న, దాసరి నరేష్, అన్నందాసు విద్యాసాగర్, కొక బిక్షం, చుక్క వెంకన్న,బందేల శ్రీను, మోరిగాల రాజయ్య,మొరిగాలా శ్రీను, భాషబోయిన బిక్షం, అన్నందాసు మచ్చగిరి, కొమ్ము సైదులు, కూరెళ్ల సైదులు, చుక్క అశోక్, కందుకూరు సురేందర్, దాసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైలుపట్టాలపై గర్భిణి ప్రసవం

### తల్లీ బిడ్డా క్షేమంతో ఆస్పత్రికి తరలింపు.. రైలులోనే నొప్పులు రాగా..తరలించే లోపు ప్రసవం

**పార్వతీపురం:** రైలు పట్టాలపై ఓ నిండు గర్భిణి ప్రసవించిన సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటు చేసుకుంది. తల్లీబిడ్డా క్షేమంగా ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వారిని వెంటనే సమీప ఆస్పత్రిలో చేర్పించారు. వివరాల్లోకి వెళితే..ఒడిశాలోని బరంపూర్‌కు చెందిన ప్రియ పాత్ర.. నిండు గర్భిణీ. కొద్ది రోజుల్లో ఆమెకు నెలలు నిండనున్నాయి. మంగళవారం ఉదయం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె సూరత్‌కు బయలుదేరింది. ఈ క్రమంలో రైలులో పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో సహచర ప్రయాణికులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ విషయాన్ని టీసీ ద్వారా గార్డుకు తెలియజేశారు. పార్వతీపురం సమీపంలోకి రైలు వచ్చే సరికి.. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీంతో సమీపంలోని బెలగాం స్టేషన్ వద్ద రైలును అత్యవసరంగా నిలిపివేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, మహిళా ప్రయాణికుల సహాయంతో రైలు నుంచి ప్రియా పాత్రను కిందకు దింపారు.




## కాసాలలో బొట్ల నర్సింలు స్మారక వాలీబాల్ టోర్నమెంట్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 13 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల గ్రామంలో బొట్ల నర్సింలు స్మారకాఅర్థం తాలూకా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 16.01.26 నుండి ప్రారంభం కానున్న ఈ క్రీడా పోటీలలో తాలూకా నలు మూలాల నుండి పలు గ్రామాలకు చెందిన జట్లు ఈ పోటీలలో పాల్గొననున్నాయి. ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పది వేల రూపాయలు, రెండవ బహుమతి గాను ఐదువేల రూపాయలు, మూడవ బహుమతి మూడువేల రూపాయలుగా నగదు బహుమతి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆటల పోటీలలో ఎంపైర్దే తుది నిర్ణయం అని నిర్వాహకులు తెలిపారు. ఒక జట్టులో పాల్గొన్న క్రీడాకారులు మరో చెట్టులో పాల్గొనకూడదని అన్నారు. ఏ గ్రామం నుండి వచ్చే క్రీడాకారుడు అదే టీములో ఆడవలసిందిగా కోరారు. క్వాటర్ ఫైనల్ బ్యాచ్ నుండి రొటేషన్ పద్ధతిని అనుసరించ పడుతుందని తెలిపారు. ఈ క్రీడలకు సంబంధించి 15.01.2026 రోజున సాయంత్రం ఐదు గంటలకు డ్రా తీయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చే క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించబడుతుందని, ఈ క్రీడలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాసాల గ్రామం నందు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఘనంగా తాజ్ పూర్ లో ముగిసిన ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

### విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



**భువనగిరి , జనవరి 13 (ప్రభాత సూర్య):** భువనగిరి మండల తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి 2500 రూపాయలు , ద్వితీయ బహుమతి 1500 రూపాయలు , తృతీయ బహుమతి 1000 రూపాయల నగదు బహుమతులు అందజేశారు . ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు , మహిళా సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు , పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా సోదరికి శుభాకాంక్షలు తెలిపారు . గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు . గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులకు , గ్రామ సిబ్బందికి , గ్రామ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు .



# ఘనంగా తాజ్ పూర్ లో ముగిసిన ముగ్గుల పోటీలు

**ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**

**విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్**

**భువనగిరి , జనవరి 13 (ప్రభాత సూర్య):** భువనగిరి మండల తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి 2500 రూపాయలు , ద్వితీయ బహుమతి 1500 రూపాయలు , తృతీయ బహుమతి 1000 రూపాయల నగదు బహుమతులు అందజేశారు . ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు , మహిళా సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు , పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా సోదరికి శుభాకాంక్షలు తెలిపారు . గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు . గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులకు , గ్రామ సిబ్బందికి , గ్రామ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు .

# పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలి

**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, జనవరి 13 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధి లోగల రామకృష్ణ కాలనిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు ఉచితంగా తీసుకెళ్లడానికి డీసీఎం వ్యాన్ ను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలో ఎవరి ఇంటిలోనైనా పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఉంటే మున్సిపల్ సిబ్బందికి అందజేయవలసిందిగా అధ్యక్ష, కార్యదర్శి కోరారు. ముఖ్యంగా కాలనీలో ఏదైనా సమస్య ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించి సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ఎల్లవేళలా ప్రజలకు కాలనీవాసులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కుమార్, రమేష్, రవీందర్ నాయక్, స్వాతి, వెంకటమ్మ, శ్రీనివాస్, కాలనీవాసులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సునీత, సునీల్ పటేల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నిర్మాణానికి లక్ష విరాళం



**కుత్బుల్లాపూర్, జనవరి 13 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవన నిర్మాణానికి బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు కె.ఎం.ప్రకాష్ గౌడ్ తనయుడు జీడిమెట్ల డివిజన్ మాజీ వార్డు సభ్యులు కెపి వినయ్ గౌడ్ లక్ష విరాలన్ని ప్రకటించి అందజేశారు. కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడేల వెంకటేశ్వర్లు నాయీ , చీఫ్ సెక్రటరీ,వి.ఎస్.ఆర్.వెంకట్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ.రేనయ్య నాయీ, మాజీ ప్రధాన కార్యదర్శి కే.పరమేష్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ ఓం మణికంఠ నాయి, బ్రాహ్మణ యూత్ ప్రెసిడెంట్ రమేష్ నాయి, భాగ్యలక్ష్మి కాలనీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సాయి నాయీ, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, చింతల్ సంఘం అధ్యక్షులు శేఖర్ నాయీ , పయ్యావుల నరేష్ నాయీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట రహదారి భద్రతా చర్యలు: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 13:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు, ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని, ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నేషనల్ హైవే--65లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్, సూచిక బోర్డులు, స్టడ్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథరిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమిషనర్, డీపీఓ సహకారంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలనిసూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే--161పై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ వద్ద సూచిక బోర్డులు, స్టడ్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రతిపాదిత ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్ వాహనాలకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అంబులెన్స్ డ్రైవర్లకు, ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ డ్రైవర్లకు అత్యవసర వైద్య సేవలు, సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డీఎం అండ్ హెచ్ఓ వసంత్ రావు, ఆర్డీవో రాజేందర్, జిల్లా రవాణా అధికారి అరుణ, తదితరులు పాల్గొన్నారు.అనంతరం నిమ్జ్, టీజీఐఐసి, ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రైతులకు మంజూరైన పరిహార అవార్డుల చెల్లింపుల వివరాలు, పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి ,రైతులకు ఇంకా చెల్లించాల్సిన చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 13:** సింగూర్ జలాశయం నుండి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రౌండ్ వాటర్ నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు, జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు.బోర్వెల్ పంప్‌సెట్ల పూర్తి వివరాలు సేకరించి, మరమ్మతులకు అవసరమైన బోర్లను వెంటనే రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని

అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు తలెత్తకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

**క్రీడా సదుపాయాలపై సమీక్ష :** అంతకు ముందు యువజన సంక్షేమ ఽ క్రీడల శాఖ, ఈఈ పీఆర్, వైద్య శాఖ అధికారులతో క్రీడా సదుపాయాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేసి, నైపుణ్యం గల సిబ్బందిని నియమించి ఏడాది పొడవునా నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియంలోని జిమ్‌లో పాడైన క్రీడా పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, స్టేడియం మరమ్మతుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాలలో సీఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

**అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, మరమ్మతులు**

అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, చిన్న మరమ్మతులపై ఏసీఎల్‌బీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూ ఓ), విద్యుత్ శాఖ ఎస్ఈ, సీపీఓ, ఈఈ పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సదుపాయం లేని అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, భవనాల్లో అవసరమైన చిన్న మరమ్మతులు పూర్తి చేసి పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

**సదరన్ క్యాంపులు, పరీక్షలపై సూచనలు:** సదరన్ క్యాంపుల్లో పరీక్షలు పూర్తయిన వారికి కార్డులు ఆలస్యం లేకుండా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి అందించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సదరన్ క్యాంపు పరీక్షలకు వచ్చే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ పాండు, జడ్పి సీఈవో జానకి రెడ్డి, యువజన సంక్షేమ క్రీడా శాఖల అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్ ఈ మిషన్ భగీరథ రఘువీర్, ఈఈ మిషన్ భగీరథ పషా, ఇరిగేషన్ ఎస్సీ భీమ్, ఈఈ పి ఆర్ యుగంధర్, డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డిడి గ్రౌండ్ వాటర్ మోహన్, ఎలక్ట్రిసిటీ ఎడి లావణ్య, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# కాటేదాన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు......

**పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**గండిపేట్, : సూర్యా ప్రతి నిధి:** సంక్రాంతి ఉత్సఅబవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్ధం పఅబశ్రీడుతాయ శ్రీని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఆయఅబశ్రీశ్రీన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముగ్గుల పోటీలు సందర్భంగా మన సంప్రదాయాలను గౌరవిస్తూ, మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికి కార్తీక్ రెడ్డి బహుమతులు అందించారు. అత్యుత్తమ ముగ్గులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ



పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరిజిల్లాలని ఆ దేవుని కటాక్షం ప్రజలపై ఉండాలని, ఆనందంగా పండగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదే విధముగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల వెంకటేష్ ను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సోదరీమణులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, డి. రమేష్ ముదిరాజ్,



నోముల రాము యాదవ్, యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, బండ రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, కే.లక్ష్మీ, ఏర్వసరిత నేత, భూదేవి రెడ్డి, సుగుణమ్మ, లక్ష్మి ప్రసన్న, పుష్ప, లలిత, మైసిరెడ్డి, గంజి రాజు నేత, సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎర్లపల్లి ప్రవీణ్, మహేందర్ ముదిరాజ్,నరేష్ యాదవ్, అశోక్, మల్లేష్, విజయ్, నానీ, మధు చారి, కృష్ణ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ రూపంలో ఉన్న స్వామిని పరిణమాడిన గోదాదేవి

## నేడు శ్రీరంగంలో అత్యంత వైభవంగా గోదా కళ్యాణం



తిరుప్పావై, గోదాదేవి కళ్యాణానికి తమిళనాడులోని శ్రీరంగం విశేష ప్రాధన్యం ఉంది. మిగతా కళ్యాణాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణానికి ఒక విశేషం ఉంది. అన్ని కళ్యాణోత్సవాలతో స్వామికి వైభవం ఉంటే గోదా రంగనాథుల కళ్యాణంలో మాత్రం వైభవం అంతా అమ్మ గోదా దేవికే ఉంటుంది. విష్ణుచిత్తుని కూతరుగా పెరిగిన అమ్మవారు శ్రీరంగనాథుడిని వలచి వరించి స్వామిలో ఐక్యం చెందిన ఇతిహాస పురాణం ఉంది. మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్–వళై యాయ్' అని అంటుంటాం. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదా దేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు

తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి నిత్యం ఆచరించి తెలియచేసిన కీర్తనలే తిరుప్పావై పాశురాలుగా ప్రసిద్ధి చెందాయి. సీతమ్మ రామచంద్రుణ్ణి వివాహమాడి ఊరుకుంది, పద్మావతి అమ్మవారు శ్రీనివాసున్ని వివాహమాడి ఊరుకుంది, కానీ గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. ఆ వైభవమే తిరుప్పావైగా నెలరోజులు సాగిన తరవాత భోగి రోజు గోదాకళ్యాణంతో ముగిస్తారు. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదలగలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలా ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. మూడు పనులు చేసి విగ్రహరూపంలా ఉండే భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అవి కృష్ణమ్ ఉద్బోధ్య, కృష్ణమ్ అధ్యాపయంతి మరియూ 'కృష్ణమ్ బలాత్కృత్య భూంక్తే'. ఆయన ఏమి ఉలకకుండా పడుకుంటే మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగుచేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలని మనకి ఆయన ఎట్లా తెలిసేట్టు చేయాలో ఆయనకి పాఠాలు నేర్పింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీదికి చిత్ర వీది అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాగమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా శ్రీవిల్లిపుత్తూరులో కలిసి ఉన్నాడు. శ్రీరంగనాథున్ని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యింది. సీతారాములకి తరువాతి కాలంలో అవతరించినా వారికి ఇలవేల్పు అవడం అమ్మ గొప్పతనం. ఈ సందర్భంగా శ్రీరంగంలో గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

# తెలుగు లోగిళ్లలో భోగి...భాగ్యం!

**భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది.**

ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీహ్యా నుంచి మకర మాసం వస్తున్నది



వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని

అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ

శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## ఎడిటోరియల్



# భోగి మంటలు రకరకాల ఆచారాలు

## సుగంధ ద్రవ్యాలను వేయడం మంచిది

**సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే పండుగ భోగిగా భావిస్తారు. ఈ భోగి పండుగ రోజును భోగభాగ్యాలు ఇచ్చే విశేషమైన పర్వదినంగా భావిస్తారు. ఈ పండగ రోజున అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి భోగి మంటలు వేస్తారు. భోగి పండుగ రోజు పిడకలు వేసి మంటలు వేస్తారు. గోదావరి జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో భోగిమంటలు వేయడం ఆనవాయితీ. కొందరు పాతవస్తువులు ఇందులో వేసి పీడ వదులుతుందని నమ్ముతారు.**

అయితే భోగి మంటల్లో కొన్ని పదార్థాలను ఒక మూటగా కట్టి వేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు కలుగుతాయని.. సకల పీడలు దరిద్రాలు పోతాయని పండితులు చెబుతున్నారు. మనలో చాలా మందికి భోగి మంటలు ఎందుకు వేస్తారో తెలియదు. ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం కాబట్టి పాత వస్తువులు, చెత్తా చెదారం వేసి వీధుల్లో మంటలు పెడతారు. కానీ పురాణాల ప్రకారం భోగి మంటల వెనుక ఒక కథ ఉంది. అదేమిటంటే.. పూర్వం రురువు అనే రాక్షసుడు ఉండేవాడట. ఆ రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి కఠోర తపస్సు చేయగా.. బ్రహ్మదేవుడి కరుణించి ప్రత్యక్షమయ్యాడట. ప్రత్యక్షమై నీ కోరిక ఏంటో చెప్పమని రురువు రాక్షసుడిని అడిగాడట. అప్పుడు ఆ రాక్షసుడు తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని బ్రహ్మదేవుడిని అడిగాడట. ఆ కోరికను బ్రహ్మదేవుడు అంగీకరించలేదట. అప్పుడు ఈ రాక్షసుడు ఎవరైనా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి, అవి బాగా మంటగా వేసి ఆ మంటల్లో నన్ను తోస్తేనే మరణించేలా వరం ఇవ్వండి అని బ్రహ్మదేవుడిని కోరాడట. దానికి బ్రహ్మదేవుడు అంగీకరిస్తాడట. అలా రాక్షసుడు మిగిలిన సమయాల్లో మరణించకుండా వరం పొందుతాడట. ఆ వర గర్వంతో దేవతలందరినీ ఎంతో ఇబ్బంది పెట్టేవాడట. ఆ బాధలు భరించలేని దేవతలు అందరూ ఏకమై ధనుర్మాసంలో 30 రోజుల పాటు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి.. వాటిని బాగా ఎండిన తర్వాత మంట వేసి.. ఆ మంటలో రురువు రాక్షసుడిని తోస్తారట. అలా ఆ రాక్షసుడి పీడ విరగడైందని.. అప్పటి నుంచి భోగి పండుగ రోజు భోగి మంటలు వేసుకోవడం ఆచారంగా వస్తోందని ఒక కథనం. అంతే కాకుండా ఈ భోగి మంటలు వేయడం వెనుక వైజ్ఞానిక రహస్యం కూడా ఉంది. అదేమిటంటే రురువు అంటే సూక్ష్మక్రిమి అని కూడా అర్థం వస్తుంది. కాబట్టి భోగి మంటలు చలికాలంలో వాతావరణంలో ఉండే సూక్ష్మక్రిములన్నీ తొలగిపోవడానికి తోడ్పడతాయనే సందేశం కూడా అందిస్తుంది. అలాగే మనలోని చెడు గుణాలన్నింటినీ కూడా పండుగ రోజు భోగి మంటల్లో కాల్చేయాలని కూడా చెబుతారు. క ఎర్రటి వస్త్రం తీసుకని అందులో కొంచెం కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు ఉంచాలి. ఆ ఎర్రటి వస్త్రాన్ని బాగా మూటకట్టి భోగి మంటల చుట్టూ 3 ప్రదక్షిణలు చేసి.. ఆ మూటను భోగి మంటలో వేయాలి. ఇలా చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

## నేటితో ముగియనున్న ధనుర్మాస వ్రతం

సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. సూర్యదేవుడు ధనుస్సురాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజువరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంతవరకూ ఉండే మాసం ధనుర్మాసంగా ఆచరించారు. వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇది. అందుకు గత నెల రోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగాయి. భోగిరోజు గోదా కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి రచించిన 'తిరుప్పావై' ని ఈ మాసం రోజులు పఠించారు. ముఖ్యంగా కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠించారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించడం ఆనవాయితీ. శ్రీరగంలో ధనుర్మాస ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది.



# నర్సాపూర్ మున్సిపల్ పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ ప్రచురణ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 13:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్ వివరాలను నోటీస్ బోర్డుపై ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకుగాను 30 పోలింగ్ స్టేషన్లో ఎన్నికల కోసం ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలు ఆరు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. హనుమంతపూర్, జగన్నాథరావు కాలనీలలో మొదటి వార్డు, ఆర్డీవో కార్యాలయం వద్ద గల పాఠశాలల 9,10,11,12, వార్డులు, మున్సిపల్ కార్యాలయం ముందు గల పాఠశాలలో 13,14 వార్డులు04వ వార్డును02,03,05,06,07,08,15వార్డులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్టు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ వి మధుసూదన్, సీనియర్ నాయకులు టి శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండలో మహేంద్ర కార్ ఎక్స్ యు సేవన్ జీరో లాంచ్ ప్రారంభం- సూర్యాపేట ఎస్పీ నరసింహులు




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాదు రోడ్డులో గల మనోరమ హోటల్ వద్ద మహేంద్ర కార్ ఎక్స్ యు సెవెన్ ఇంటూ జీరో లాంచ్ కు ముఖ్య అతిథులుగా సూర్యాపేట ఎస్పీ నరసింహ, ఎండి విజయ్ సిగం, సీఐ ఆదిరెడ్డిలు పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. లగ్జరీ సేఫ్టీ, 2026 ఫీచర్స్ కలిగిన 360 డిగ్రీల కెమెరా సెవెన్ సీటర్స్ కొనుగోలుదారులు గమనించగలరని. ఈ యొక్క కారు ప్రారంభ రూపాలు పెట్రోల్ కార్ కు 13 లక్షల 66,000.,, డీజిల్ కార్ కు 14 లక్షల 96 వేల రూపాయలు ఈ అవకాశాన్ని కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్ర, మహేంద్ర కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసాద్ ఉడుపి హోటల్లో చారులో జెర్రీ

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ హైదరాబాద్ రోడ్డులో గల ప్రముఖ హోటల్ శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్లో సోమవారం రాత్రి అల్పాహారం తీసుకుంటున్న సమయంలో కస్టమర్లకు చారులో జెర్రీ కనపడింది మోస్ట్ వీఐపీలు వచ్చేటువంటి ఈ హోటల్ కి ఇలాంటి పరిస్థితి వచ్చింది అంటే మరి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఏం చేస్తున్నట్టు నల్లగొండ పట్టణ కేంద్రంలో ఉండే అధికారులు కనీసం ఈ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం లేదా హోటల్కి పదేపదే తనిఖీలు జరిపి ఉంటే ఎప్పుడు చేశారు ఎన్ని నెలల క్రితం ఎన్ని సంవత్సరాల క్రితం తనిఖీలు జరిగి ఉంటాయి ఒకవేళ ఆ హోటల్ విసిటింగ్ వెళ్లి ఉంటే చాయ్ తాగడానికి వెళ్లారా టిఫిన్ చేయడానికి వెళ్ళారా మరి ఇంకా దేనికైనా వెళ్లారా, ఇలా జరిగినందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు మున్సిపాలిటీ అధికారులు కచ్చితంగా వారిపై యాక్షన్ తీసుకోవాలి మరి ఏం చేస్తారన్నది వేచి చూడాల్సిందే.



# నేలపైన సంక్రాంతి హరివిల్లు..కాంగ్రెస్ వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు







## సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది

## టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 13 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సందడిగా జరిగాయి. మంగళవారం ఫతేనగర్ పైప్ లైన్ రోడ్, రామాలయం టెంపుల్ సమీపంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో 60 మంది మహిళలు పోటాపోటీగా పాల్గొన్నారు.ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఉదయాన్నే ఈ కార్యక్రమానికి చేరుకున్నారు. వయోబేధం లేకుండా వారంతా అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అందమైన రంగవల్లులు వేశారు. ఒక్కొక్కరు పోటాపోటీగా వేసిన ఈ ముగ్గులు ఎంతో ముచ్చట గొలిపాయి. రకరకాల రంగులతో వేసిన చుక్కల ముగ్గులు, పూల అలంకరణలు ఆ ప్రాంతాన్ని నేలపైన హరివిల్లులా మార్చాయి. పండుగల ప్రాముఖ్యత, సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తి వంటి వివిధ కాన్సెప్టులతో మహిళలు వేసిన ముగ్గులు స్థానికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులను ఆయన తిలకించి వారి కళా నైపుణ్యాన్ని ఎంతగానో ప్రశంసించారు. బండి రమేష్ మాట్లాడుతు సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు, మహిళల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని వినయ్ ముదిరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సదరు కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన బండి రమేష్, మహిళల సృజనాత్మకతను, ముగ్గుల అందాన్ని పరిశీలించి ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేశారు. అనంతరం బండి రమేష్ విజేతలను ప్రకటించి, వారి చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, కే. అశోక్ ముదిరాజ్, హమీద్, అశోక్, క్యాసరాజు, అనిల్, మధు, జ్యోతి, రజని, శాంతి ఇతరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాధ బాధితులను పమర్శించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 13:** సంగారెడ్డి నుండి నారాయణ ఖేడ్ వెళ్తున్న ౧+ూ=ుజ బస్సు వైకుంఠ పురం సమీపంలో ఫ్లెక్సీలను తరలించే ఆటో ను వెనుకనుండి డీ కోన్న ఘటనలో జరిగిన ప్రమాదంలో బస్సు లో ప్రయాణిస్తున్న బాలిక పూజ మృతి చెందటం తో పాటు 7 గురు ప్రయాణికులు గాయపడిన ఘటన పై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నారాయణ ఖేడ్ మండలం రాయకల్ గ్రామానికి చెందిన పూజ.. బాసర లోని ××ు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పూజ (17) ఈ ఘటన లో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించే సమయంలో చనిపోయినట్లు సమాచారం తెలుసుకోని మంత్రి విచారం వ్యక్తం చేసారు. ఈ ఘటనలో గాయపడిన 7 గురు ప్రయాణికులకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా వైద్య శాఖాధికారి ని అదేశించారు. ఈ ఘటన లో నిషిత అనే ప్రయాణికురాలు చేయ్యి విరిగిపోయడం తో అమె కు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి లోని ప్రవేట్ అసుపత్రికి తరలించడం జరిగిందని మంత్రి కి వైద్య శాఖాధికారి వెల్లడించారు. స్వల్పంగా గాయపడిన ఇతర ప్రయాణికులకు చికిత్స అందించి అండగా నిలవాలని మంత్రి అదేశించారు.



# సీనియర్ సిటిజన్స్ కూర్చునే బెంచీల తొలగించిన అధికారులు

**గండిపేట :** సూర్య ప్రతినిధి సీనియర్ సిటిజన్స్‌కు ఉపయోగంగా ఉండే బెంచీలను తొలగించడంతో వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోల్డెన్ టెంపుల్ డివైడర్ వేయడం వల్ల సీనియర్ సిటిజన్స్ కూర్చునే బెంచీలు తీసి వేశారు. దీంతో వారు ఎక్కడ కూర్చోవాలో తెలియక మాల్యాద్రినాయుడు ఆధ్వర్యంలో అందరూ కలిసి కుర్చీలు కొని టెంపరరీగా రోడ్డు పక్కన కూర్చుని నిరసన తెలిపారు. అధికారులు ప్రజలకు ఉపయోగంగా వ్యవహరించాలని కానీ ఇలా నిరుపయోగంగా చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్ నిబంధలు పాటించాలి



## మాదాపూర్ డీసీపీ సాయి మనోహర్

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియఅబశ్రీశ్రీమ నిబంధలు పాటించాలని మాదాపూర్ డీసీపీ సాయి మనోహర్ అన్నారు. మంగళవారం కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో కోకాపేట గ్రామస్తులతో కలిసి ప్రస్తుతం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ మంథ్ – ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ చేపడుతున్న అరైవ్, అలైవ్ కార్యమంలో క్రింద ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈ నెల 13 నుంచి 24 వ తేదీ వరకు పది రోజుల పాటు కొనసాగుతున్నట్లు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, లోకల్ యూత్, వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకున్నారు. ఈ సదస్సులో భాగంగా గతంలో రోడ్డు ప్రమాదాలకు గురైన బాధిత కుటుంబాల అనుభవాలను కూడా పంచుకోవడం జరిగింది. కోకాపేట గ్రామానికి చెందిన నిరంజన్ అనే యువకుడు, సీబీఐటీ కాలేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన సంఘటనను భావోద్వేగంగా వివరించారు. ఆయన మాటలు గ్రామస్తుల్లో రోడ్డు భద్రతపై లోతైన అవగాహన కలిగించాయి. అలాగే, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి అంగవైకల్యానికి గురైన బాధితులు ఎదుర్కొనే శారీరక, మానసిక వేదనల గురించి లోకల్ డాక్టర్ డాక్టఅబశ్రీశ్రీర్ జాఫర్ వైద్యపరంగా వివరించి, రోడ్డు ప్రమాదాల నివారణ ఎంత అవసరమో స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, నార్సింగ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ హరికృష్ణ రెడ్డి, ఎస్సై పి.రాజేష్ గౌడ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ నుండి ఏఎంవీఐ శ్రీముఖి,

కోకాపేట మాజీ కార్పొరేటర్ ఆదిత్య రెడ్డిలు హాజరై తమ అనుభవాలను పంచుకొని, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై విలువైన సూచనలు చేశారు. ఈ సదస్సు ద్వారా గ్రామస్తుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెరగడమే కాకుండా, రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అన్న భావన మరింత బలపడింది.

# ఆడపడుచులు సంక్రాంతి ముగ్గులు

**నల్గొండ ప్రభావతి సూర్య:** నల్లగొండ పట్టణ కేంద్రంలో మిర్యాలగూడ రోడ్డు అల్కాపురి కాలనీ మహిళలు, చిన్నారులు, భోగి సంక్రాంతి పండుగ పునస్కరించుకొని ముగ్గులు వేస్తున్న దృశ్యం...



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.